జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 8-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 268 పేజీలు: 4 వెల : రూ.7



# సండే.. వారికి.. కలెక్షన్ డే

* గర్భగుడిలో దర్శనం కల్పిస్తామని కొందరు కాసులు వసూలు * డైలీవేజ్‌లో పనిచేస్తున్న కొందరు ఇల్లీగల్ దందా * చూసీచూడనట్టు వదిలేస్తున్న ఆలయ అధికారులు * అరసవల్లి ఆలయ ప్రతిష్టను మంటగలుపుతున్న సిబ్బంది* పట్టించుకోని పాలకులు, అధికారులు

**శ్రీకాకుళం క్రైం, మార్చి 7 (వార్త):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానంలో 12 మంది రోజువారీ కింద పనిచేస్తున్నారు. వారు ఉద్యోగులు కాని ఉద్యోగులు. రెగ్యులర్ సిబ్బంది మాదిరిగా యూనిఫారాలు వేసుకుంటారు. వారికి కొద్ది నెలలుగా జీతాలను దేవస్థానం అధికారులు ఇవ్వకపోయినప్పటికీ అంతా తామే అన్నట్టుగా వ్యవహరిస్తుంటారు. తాము లేనిదే ఆలయం నిర్వహణ లేదనే భ్రమలో బతికేస్తుంటారు. వీరికి జీతాలు సక్రమంగా రానప్పటికీ దేవస్థానంలో ఏ విధంగా బతుకుసాగదీస్తున్నారన్న అనుమానం ఎవరికైనా కలుగకమానదు. ఇక్కడే ఓ ట్విస్టు ఉంది. రోజువారీ పని కింద పనిచేస్తున్న వారిలో కొందరు కొత్త దందాను ఆలయంలో నడుపుతున్నారు. ప్రోటోకాల్ దర్శనం పేరిట కొందరు భక్తులను గర్భగుడిలోకి తీసుకువెళ్లి దర్శనం చేయిస్తుంటారు. వారి నుంచి ఎంతోకొంత పుచ్చుకుని పంచుకుంటున్నారు. ఇదంతా ఓ సిండికేట్‌లానే ఉంటోంది. ఈ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరసవల్లి సూర్యనారాయణస్వామిని దర్శించుకునేందుకు ఆదివారం ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా ఒడిశా నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. డైలీవేజ్ సిబ్బందిలో కొందరు ఒక గ్రూపుగా ఏర్పడి ఎవరికీ అనుమానం రాకుండా ఒకరు కేశఖండనశాల వద్ద, మరొకరు ఇంద్రపుష్కరిణి, ఇంకొకరు పార్కింగ్ స్థలాలు, టిక్కెట్ కౌంటర్ వద్ద ఆలయ యూనిఫారం వేసుకుని ఉంటారు. కాస్ట్‌లీ భక్తులను ఎరవేసి వారిని వీఐపీ దర్శనం పేరిట ఆలయం లోపలికి తీసుకువెళ్లి గర్భగుడిలో దర్శనాలు చేయిస్తున్నారు. వారి నుంచి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేస్తున్నారు. వీరు తమ ఫోన్ నంబర్లకు వారికి ఇస్తూ మళ్లీ వస్తే మాకు ఫోన్ చేయాలని చెబుతుంటారు. దీనివల్ల ఆలయ ఆదాయానికి గండి పడుతోంది. అయితే ఈ వ్యవహారం ఆలయ అర్చకులు, అధికారులకు తెలిసినా తాము ఎలాగూ జీతాలు ఇవ్వడం లేదు కదా.. పోనీలే అనే భావనలో ఉంటూ చూసీచూడనట్టు వదిలేస్తున్నారు.




## కదిలించిన వార్త

అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో మరుగుదొడ్డి పక్కన అన్నప్రసాదం వంటలపై 'జాతీయ వార్త'లో వచ్చిన కథనానికి దేవస్థానం అధికారులు స్పందించారు. శాశ్వత అన్న ప్రసాదం వంటశాల నిర్మాణం పూర్తయ్యే వరకూ తాత్కాలిక వంటశాల పక్కనే ఉన్న మరుగుదొడ్డికి తాళం వేశారు. ఆ భవనం ముందు బారికేడ్లు ఏర్పాటు చేశారు.



## మహిళా సాధికారతతోనే..
# సమాజ అభ్యున్నతి




* సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం
* మహిళ సాధికారతకు ప్రాధాన్యత
* మహిళల భద్రత కోసం హెల్ప్ డెస్క్
* వారం రోజుల వ్యవధిలో ఒక ప్రత్యేక యాప్
* జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి

**శ్రీకాకుళం, మార్చి7(వార్త):** మహిళ సాధికారతతోనే సమా జం అభ్యున్నతి సాధిస్తుందని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని 80 అడుగుల రహదారిలోని బృందావనం ఫంక్షన్ హాల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం రూరల్, రెండవ పట్టణ పోలీస్ స్టేషను పరిధిలో ఉన్న మహిళ పోలీసులు, ఉమెన్ కానిస్టేబుల్, మహిళ పోలీసు సిబ్బందితో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని నిర్వహించారు. తొలుత ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మహిళ సాధికారతకు జిల్లా పోలీసు శాఖ అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. మహిళ సాధికారత వారోత్సవాలు భాగంగా గత వారం రోజుల నుంచి జిల్లాలో పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, ఓపెన్ హౌస్ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రతీ విజయం వెనుక మహిళ భాగస్వా మ్యం ఉంటుందన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం ఉమెన్ హెల్ప్ డెస్క్ ప్రతి పోలీసు స్టేషన్లో త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. తప్పు చేయనంత వరకు ప్రతి మహిళ నిర్భయంగా స్వేచ్ఛగా మీ సమస్యను చెప్పాలన్నారు. మీ కోసం హోమ్ గార్డు నుంచి నాతో సహా జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మహిళలు, విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం ప్రత్యేకంగా క్యూఆర్ స్కాన్ ద్వారా ఆటో, ఆటో డ్రైవర్లు వ్యక్తిగత వివరాలు తెలుసుకుని విధంగా ఓ యాప్‌ని ఒక వారం రోజుల వ్యవధిలో ప్రారంభిస్తామని తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాలపై డయల్ 100, 112, చైల్డ్ లైన్ 1098, సైబర్ 1930, సైబర్ మిత్ర వంటి టోల్ ఫ్రీ నెంబర్లు, సంబంధిత పోలీస్ అధికారుల ను తక్షణమే సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కేవీ రమణ, టౌన్ డీఎస్పీ వివేకానంద, సీఐలు పైడిపు నాయుడు, ఈశ్వరరావు, నాగరాజు, త్రీనేత్రి ఎస్సైలు హరికృష్ణ, జనార్ధన్, లక్ష్మి, చంద్రకళ, మహిళా పోలీసులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక



## కొలిగాంలో మహిళా దినోత్సవం

**ఇచ్ఛాపురం,మార్చి 7(వార్త):**కొలిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు నరేంద్రనాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. మహిళా ఉపాధ్యాయులు జ్యోతి, పద్మావతి,రేణుక, అమిత, స్వప్నరాణి, చంద్రవదన, బర్షనాయక్, దేవకి, వాణిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిను చంద్ర, నిలీప్‌కుమార్, పీతాంబర మాలి, గొలివి పాపారావు, శ్రీనివాస్ పుండి, ఉప్పాడ పాపారావు, ఇనుమల శ్రీనివాసరావు, కిరణ్, జగన్, కేశవ పాల్గొన్నారు.



# పిల్లల ఆరోగ్య సంరక్షణకే ప్రాధాన్యత

**-బూరవెల్లి అంగన్‌వాడీని పరిశీలించిన కలెక్టర్**



**శ్రీకాకుళం, మార్చి 7(వార్త):** జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, గార ప్రాజెక్ట్ పరిధిలోని బూరవెల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రీ-స్కూల్ పిల్లలతో సరదాగా ముచ్చటించి, వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న ఇద్దరు పిల్లల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేశారు. అంతేకాకుండా, కేంద్రంలోని పోషణ కేంద్రం స్థితిని క్షుణ్ణంగా సమీక్షించి, మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ నీటిని స్వయంగా తాగి పరిశీలించి, నాణ్యతను నిర్ధారించారు. ఈ పర్యటనలో కలెక్టర్ పిల్లల ఆరోగ్య సంరక్షణ, పోషకాహార లోపం నివారణ తదితర అంశాలపై అంగన్వాడి కేంద్రంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. కలెక్టర్ వెంట ఐసిడిఎస్ పీడి బి.శాంతి శ్రీ కూడా ఉన్నారు.

# పోరాటంతో వేతన ఒప్పందం సాధించాం

**-కార్మికులకు సీఐటీయూ అభినందన**



**మందస, మార్చి 7(వార్త):** పోరాడి విజయం సాధించిన రైస్ మిల్లు కార్మికులకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, కార్యదర్శి ఎన్.గణపతి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు అభినందనలు తెలియచేసారు. నూతన వేతన ఒప్పందంకై పోరాటం చేసి విజయం సాధించిన మందస మండలం సిద్దూరు రైస్ మిల్లు కార్మికులకు సీఐటీయూ అభినందనలు తెలియజేసింది. 2024 జులై నుండి అమలు కావలసిన నూతన వేతన ఒప్పందం కోసం గత ఎనిమిది నెలలుగా పోరాడుతున్నారు. 2025 ఫిబ్రవరి 11 నుండి 26రోజులు సమ్మె నిర్వహించి విజయం సాధించడం జరిగింది. అనేక దఫాలు శ్రీకాకుళం డిసియల్ వద్ద, స్థానిక ఆర్డిఓ, తహసీల్దార్ కార్యాలయాలలో జరిగిన చర్చలు విఫలం కావడంతో వివిధ రూపాల్లో పోరాటం నిర్వహించడం జరిగింది. మండల, జిల్లా, డివిజన్ స్థాయిలో అనేక ఆందోళనలు కార్మికులు చేపట్టారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు జోక్యం చేసుకొని యూనియన్ తో సంప్రదింపులు జరిపిన నేపథ్యంలో ఎట్టకేలకు ఒక అంగీకారం కుదిరింది. కార్మికుల సమ్మె శిబిరం వద్ద కార్మికులతో విజయోత్సవ సభ జరిపి పోరాడి విజయం సాధించిన కార్మికులకు సీఐటీయూ నాయకులు అభినందనలు తెలియజేశారు. సమ్మె విరమించడం జరిగిందని ప్రకటించారు. చర్చలు సారాంశం కార్మికులకు వివరించారు. యజమానులకు కార్మికులకు మధ్య జరిగిన చర్చలలో గత కూలీ రేట్లపై 19.5% పెరుగుదలకు యాజమాన్యం అంగీకారం తెలపడంతో కార్మికులు కూడా అంగీకరిస్తూ సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. సమ్మె సందర్భంగాను, రేట్లు పెంపుదల సందర్భంగా సహకరించిన అధికారులు, రైస్ మిల్లు యూనియన్ జిల్లా నాయకులకు, పోలీస్ లకు కార్మికులంతా ధన్యవాదాలు తెలియజేశారు. చర్చలలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, మండల కన్వీనర్ కె.కేశవరావు, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.బాలకృష్ణ, కె.క్రిష్ణారావు, ఎన్.లచ్చయ్య, బి.మల్లేసు, పి.కుర్మారావు, ఆర్.ఏకాశీ, సిహెచ్ మోహనరావు, పి.తులసిరాజు, టి.లక్ష్మీనారాయణ, రైస్ మిల్లర్స్ యూనియన్ ప్రతినిధి శాసనపురి మురళీకృష్ణ, యాజమాన్య ప్రతినిధులు ఐ.వెంకటేశ్వర రావు, వి.జగదీష్, వి.శివ, బి.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# అందరం జనరిక్ మందులే వాడుదాం




**శ్రీకాకుళం, మార్చి 7(వార్త):** అందరం జనరిక్ మందులే వాడుదాం అని, భారతీయ ప్రధానమంత్రి జన్ ఔషధి పరియోజన పథకం క్రింద ఏర్పాటుచేసిన జన ఔషధి కేంద్రాలు జిల్లాలో మరిన్ని ప్రారంభం కావాలని, తద్వారా అతితక్కువ ధరకే నాణ్యమైన మందులు అందుబాటులోకి వస్తాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. టి.బాలమురళీకృష్ణ ఆకాంక్షించారు. కార్యక్రమంలో శుక్రవారం రెడ్ క్రాస్ సంస్థ మరియు ఫార్మాస్యూటికల్ మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం స్థానిక రెడ్ క్రాస్ సంస్థ కార్యాలయం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి డిఎంహెచ్ఓ ముఖ్యఅతిథిలుగా పాల్గొని రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ తో కలిస మాట్లాడుతూ జన్ ఔషధి కార్యక్రమం ద్వారా ప్రముఖ కంపెనీలు తయారుచేసే మందులు, సర్జికల్ ఐటమ్స్ అతి తక్కువ ధరలకే నాణ్యమైనవి లభిస్తాయని, దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సామాన్యులకు కూడా ఔషదాలు అందుబాటులో ఉండేలా భారత ప్రధాని ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన పథకం ప్రారంభించారని గుర్తుచేసారు. 2008లో ప్రారంభమైన ఈ పథకం జిల్లాలో 7 కేంద్రాల ద్వారా ఔషదాలు అందించడం జరుగుతుందని, తద్వారా పేదలకు ఎంతో ఉపశమనం లభిస్తుందని అన్నారు. బి.జె పి జిల్లా అధ్యక్షులు సిరిపురపు తెజేశ్వర రావు మాట్లాడుతూ జన్ ఔషధి దివాస్ నేటికీ 6 వసంతాలు పూర్తి చేసుకుంటున్న శుభతరుణమని, జన్ ఔషధి సేవలు ద్వారా ప్రజలకు మరింత స్వస్తత కలిగించాలని, నాణ్యమైన మందులు అందరూ వినియోగించుకోవాలని ఆయన జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారితో మాట్లాడి మరిన్ని మందులు అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తానన్నారు. జన్ ఔషధి పథకంపై ప్రజలకు అవగాహనా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ నరసింహ కిషోర్, డ్రగ్స్ ఏడి ఎం.చంద్రరావు, రాష్ట్రీయ స్వాస్థ్య కార్యక్రమం నోడల్ అధికారి రాజేష్, రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ పి.జగన్మోహన్ రావు, రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి బలివాడ మల్లేశ్వరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె చెన్నకేశవ రావు, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, నిక్కు అప్పన్న, బి. చిన్మయిరావు, కళ్యాణ్, పి వైకుంఠ రావు, రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయకర్తలు కె.సత్యనారాయణ, జి.రమణ,పెంకి చైతన్య, బిజెపి సభ్యులు బిర్లింగి ఉమామహేశ్వర రావు, అట్టాడ రవిబాబ్జి, చల్లా వెంకటేశ్వర రావు, మేనేజర్లు గుణాకరరావు, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు. కె శ్యాంసుందర్ రావు, కె.నర్సింగరావు, ఫార్మాసిటిక్స్ భాగ్యభారతి, శ్రావణి, రెడ్ క్రాస్ సంస్థ వాలంటీర్లు, జూనియర్ రెడ్ క్రాస్ సంస్థ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా ఉచిత టైలరింగ్ శిక్షణ



**శ్రీకాకుళం, మార్చి 7(వార్త):** జిల్లాలోని వెనుకబడిన తరగతుల మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణను జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం లిమిటెడ నిర్వహిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను, గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం కింద 18-50 సంవత్సరాల మధ్య వయస్సు గల వెనుకబడిన తరగతులు, కాపు (తెలగ, బలిజ, ఒంటరి), మరియు అగ్రవర్ణాలలోని పేద వర్గాలకు చెందిన మహిళలకు ఈ శిక్షణ ఇవ్వబడుతుంది. మహిళల అభివృద్ధికి తోడ్పడే ఈ శిక్షణలో పాల్గొనాలనుకునే అర్హులైన అభ్యర్థులు తమ పూర్తి వివరాల కోసం సంబంధిత గ్రామ/వార్డు సచివాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లేదా మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించవచ్చు. శిక్షణకు వెనుకబడిన తరగతులకు 3113, కాపు వర్గాలకు 118, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 173 లక్ష్యాలను ప్రభుత్వం కేటాయించింది. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ కూడా అందజేయబడుతుంది. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## ఉపాధి, వ్యవసాయ కార్మికులకు న్యాయం చేయండి

**కొత్తూరు, మార్చి 7(వార్త):** ఉపాధి హామీ, వ్యవసాయ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మార్చి 12 విజయవాడలో మహాధర్నాకు తరలి రావాలని ఎ.పి.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు.సిర్ల.ప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న ఉపాధి,వ్యవసాయ కూలీలకు అదనంగా పని దినాలు పెంచాలని, రోజు కూలీ రూ.600కు పెంచాలని, 3 సెంట్లు ఇళ్ల స్థలం, ఇళ్లు నిర్మాణానికి 6 లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రతి దళిత కాలనీకి 2 ఎకరాల స్మశాన స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసమస్య ల పై మార్చి 12 న విజయవాడ లో మహా ధర్నా ఉందని,వ్యవసాయ కార్మికులు అందరూ మార్చి 11 న బయలు దేరి రావాలని కోరారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటిసభ్యులు పి.భవాని, డి.లక్ష్మణరావు, యస్.మంగమ్మ, రఘు తదితరులు పాల్గొన్నారు.

## మరువాడ ప్రకృతి వ్యవసాయ యూనిట్ పరిశీలన

**వంగర, మార్చి 7(వార్త):** మరువాడ ప్రకృతి వ్యవసాయ యూనిట్‌ని విజయ నగరం జిల్లా అడిషినల్ డీపీఎం స్వామినాయుడు శుక్రవారం పరిశీలించారు. గ్రామాల్లోని రైతులతో మాట్లాడారు. వచ్చే ఖరీఫ్ కి వరి వేసుకునే రైతులు వరి దమ్ము కి 40 రోజులు ముందు పచ్చి రొట్ట విత్తనాల్లో 20 రకాల విత్తనాలు పిఎండిఎస్ కలుపుకుని అవి పెరిగిన 40 నుండి 45 రోజులు ముందు దమ్ము లో కలియదున్ని వరి ఊడవటం వలన పంట కు ఏటు వంటి రసాయన ఎరువులు యూరియా,డిఎపి, పొటాష్ లు వాడవలసిన అవసరం లేదని రైతులకు చెప్పారు. గత సంవత్సరం పీఎండీస్ వేసిన రైతుల అనుభవాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రాజాం ఎపిసిఎన్ఎఫ్ ఎంటి పద్మ ,యూనిట్ ఇన్చార్జి సింహాద్రి నాయుడు, ఐసిఆర్పి పోలినాయుడు రైతులు తదితరులున్నారు.

## ఆర్‌జీయూకేటీలో ఘనంగా ప్రారంభమైన టెక్ ఫెస్ట్



**ఎచ్చెర్ల, మార్చి 7(వార్త):** రాజీవ్ గాంధీ విజ్ఞానిక విశ్వవిద్యాలయంలో జాతీయ టెక్నో మేనేజ్‌మెంట్ ఫెస్ట్ శనివారం ఘనంగా ప్రారంభించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆచార్య విజయ్‌కుమార్ స్టాల్స్‌ని ప్రారంభించారు. టెక్నివర్స్ మార్చి 7 నుండి 9 తేదీలు లో 3 రోజులు జరగనున్నది. ఈ టెక్ని వర్స్ లో ఐ ఐ టి గువహతి, ఐ ఐ టి తిరుపతి, ఐ ఐ టి హైదారాబాద్, ఐ ఐ టి మద్రాస్, ఐ ఐ టి జోధ్పూర్, ఐ ఐ టి భువనేశ్వర్, ఇస్రో నుంచి ఎన్ ఐ టి నాగపూర్ ప్రొఫెసర్లు లెక్చర్స్ ఏఐ మీద, సెన్సార్ మీద, హైడ్రాలజీ మీద, మెకానికల్ బిహేవియర్ ఆఫ్ హై టెంపరేచర్ అల్లాయ్స్ మీద, విఎల్ఎస్ఐ, పవర్ ఎలక్ట్రానిక్స్ మీద, ఉపన్యాసాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ టెక్ని వెర్స్ లో డిపార్టుమెంటల్ వర్క్ షాప్స్, టెక్నికల్ క్విజ్, రోబోటిక్స్, టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్ ఇలా 30 పైబడి ఈవెంట్స్ ఉన్నాయి. ఈ టెక్నివెర్స్ కి కన్వీనర్ గా గేదల రవి డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ మరియు సిహెచ్ తేజ కిరణ్ సివిల్ హెచ్ఓడి కొ- కన్వీనర్ గా ఉన్నారు. ఈ కార్యక్రమానికి డైరక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముని రామ కృష్ణ, డీన్ అకడమిక్స్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ సి హెచ్ వాసు, అకౌంట్స్ ఆఫీసర్ కె మోహన రావు, మరియు డిపార్టుమెంట్ హెచ్ ఓ డి లు, ఉపాధ్యాయులు మరియు సహా ఉద్యోగులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## గో సంస్థ ఆధ్వర్యంలో పరిశుభ్రత

**పలాస, మార్చి 7(వార్త):**కిష్టపురం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా గ్లో సంస్థ స్వంత నిధులతో నిర్మించిన మంచినీటి పథకం చుట్టూ ఎక్కువ చెక్క ప్లాస్టిక్ సంబంధించి వస్తువులు ఉండటంతో గ్లో సంస్థ ఛైర్మన్, శాసనసభ్యులు ఆదేశాలతో దాని చుట్టూ శుభ్రపరచి పూర్తిగా వ్యర్థ పదార్థాలను దూరంగా తీసుకెళ్లి పారబోయడం జరిగింది. గ్రామం చుట్టూ ఉన్నటువంటి చాలా రోజుల నుంచి పారిశుధ్యం ఆగిపోయినందువల్ల చెత్త ఎక్కువగా ఉండటంతో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సంపూర్ణంగా గ్రామమంతా పారిశుధ్యం చేపట్టారు. కార్యక్రమానికి జెసిబి ని ఉచితంగా ఇచ్చిన కిక్కర డిల్లేశ్వరావుకి గ్రామం తరపున అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు దిల్లేశ్వరరావు , ముకుందరావు ఆనందరావు, లక్ష్మీనారాయణ, కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## హెడ్ కానిస్టేబుల్ గవరయ్య ఆకస్మిక మృతి



**మందస, మార్చి 7(వార్త):** మందస పోలీసు స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బి.గవరయ్య అకస్మికంగా మరణించారు. కుటుంబసభ్యులు వేరే ఊరు వెళ్ళగా, తిరిగి వచ్చేసరికి గవరయ్య ఇంటిలో మృతి చెంది ఉండడాన్ని గమనించి, కన్నీరు, మున్నీరుగా విలపించారు. దీంతో ఆయన కుటుంబసభ్యులు, బంధువులు, పోలీసువర్గాలలో విషాదం నెలకొంది. గవరయ్యకు మంచి పోలీస్ గా గుర్తింపు ఉంది. మరణించిన హెడ్ కానిస్టేబుల్ గవరయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని కాశీబుగ్గ రూరల్ సీఐ తిరుపతిరావు, మందస ఎస్సై కె.కృష్ణ ప్రసాద్ పరిశీలించి, సంతాపం తెలియజేసారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



## గ్రీన్ అంబాసిడర్ జీతాలు.. సర్పంచ్ స్వాహా

**కొత్తూరు, మార్చి 7 (వార్త):** కొత్తూరు మండలం, మెట్టూరు బిట్ వన్ పంచాయతీలో గ్రీన్ అంబాసిడర్ కార్మికులుగా 2022వ సంవత్సరంలో కొంతమంది కార్మికులు జాయిన్ అయ్యారు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు అంటే 2025 జనవరి వరకు వీరికి అందాల్సిన జీతాలు సుమారుగా ఒక 15 నెలల జీతం మాత్రమే చేతికి అందడం జరిగింది. ఇంకా 9 నెలల జీతం బకాయిలు ఉండడంతో ఆ గ్రామ సర్పంచ్ ని, ప్రస్తుత సెక్రెటరీగా విధులను నిర్వహిస్తున్న వారిని అడగగా వీరి యొక్క జీతాలను ఇదివరకే మొత్తం చెల్లించినట్లుగా చెప్పారు. పంచాయితీ గ్రాండ్ నుండి మొదటిసారి 72 వేల రూపాయలు, మరొకసారి 1,26,000 రూపాయలు, చివరిసారిగా 90 వేల రూపాయలు జనవరి 2025 వరకు వీరి యొక్క జీతాలు పంచాయతీ నుంచి విత్ డ్రా అయినట్లు ప్రస్తుత సెక్రటరీ చెప్పడం జరిగింది. అయితే ఇక్కడే అసలు గమ్మత్తు జరిగింది. ఈ కార్మికుల యొక్క జీతాలను అప్పటి సెక్రటరీ,ఆ గ్రామ సర్పంచ్ ఇద్దరు కలిసి వీరి జీతాలను సర్పంచ్ కుటుంబ సభ్యులలో ఒకరి అకౌంట్లోకి ఈ డబ్బులను మళ్లించి పంచాయితీ నిధులను దుర్వినియోగం చేశారు. ఈ కార్మికులు పలుమార్లు జీతాల కోసం సర్పంచ్ ని అడగగా ఇంకా మీ యొక్క బిల్లులు పెట్టలేదని దాటవేస్తూ ఉండటంతో ఈ కార్మికులు ఆర్ అండ్ ఆర్ యాక్ట్ లో అడగగా వీరి యొక్క జీతాలు ఇదివరకే స్వాహా అయినట్లుగా తెలియడంతో ఈ విషయాన్ని మండల అధికారుల దృష్టికి తీసుకునివేళ్ళగా వారు దీనిపై దర్యాప్తు చేసి వీరి జీతాలు వచ్చేటట్లు చూస్తామని చెప్పడంతో ఈ కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం




**శ్రీకాకుళం, మార్చి 7(వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషులు శ్రీకాకుళం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేఖ అధ్యక్షత వహించగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.ఆర్.రజిని, శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయిప్రత్యూష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమాజంలోని ప్రతిఒక్కరూ మహిళలను గౌరవించడం, ప్రోత్సహించడం ద్వారా మహిళా సాధికారత సాధ్యమౌతుందని సభాధ్యక్షులు డాక్టర్ సురేఖ పేర్కొన్నారు. డాక్టర్ కె.ఆర్ రజిని మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంటున్నారని, రాబోయే కాలంలో మరింత సాధికారత సాధించవలసిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఆర్డీవో సాయి ప్రత్యూష మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా నేటి సమాజానికి అనుగుణమైన, అవసరమైన అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలన్నారు. నేడు అనేక రంగాల్లో అవకాశాలు ఉన్నాయని కొత్త కోణంలో ఆలోచించి అటువైపుగా అడుగులు వేస్తూ నూతన మార్గాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్.ఆర్.హరిత, డాక్టర్. వై.పోల్ నాయుడు, కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పలాస, మార్చి 7(వార్త):** చినబాడాం ఫీడర్‌పై సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఆర్ డి ఎస్ ఎస్ స్కీం లో కొత్త విద్యుత్ స్తంబాలు మార్చుతామని విద్యుత్ సరఫకు అంతరాయం ఏర్పడుతుందని పలాస డివిజన్ , విద్యుత్ శాఖ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి యజ్ఞేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. పెంటిబద్ర ,జయారంచంద్రపురం, పద్మ నాభపురం, పాత జాతీయ రహదారి 5, తాలభద్ర, నీలా పురం, నర్సిపురం, రైల్వేగేట్ డౌన్, పెసరపాడు, చినబాడాం అంతరకుడ్డ ,రాజపురం, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పాటుతుందని తెలిపారు.

## భక్తి, శ్రద్ధలతో ఎల్లమ్మతల్లికి పూజలు

**మందస, మార్చి 7(వార్త):** గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే జామి ఎల్లమ్మతల్లి జాతర ఘనంగా జరిగింది. మూలిపాడు పంచాయతీలో గల గోపాలపురం -శ్రీనివాసపురంలో గల ఎల్లమ్మతల్లి జాతరకు సోంపేట, మందస, కంచిలి మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి, ఎల్లమ్మతల్లిని దర్శించుకున్నారు. ఆలయంలో ఉండే పుట్టకు భక్తులు అర్చకులు గుగ్గిలాపు చిన్నారావు, కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలిపాడు పంచాయతీ సర్పంచ్ గుసిరి వెంకటరావు, ఉపసర్పంచ్ రామచంద్రచౌదరి, కమిటీ నాయకులు గౌరహరోమహంతి, బైరి హేమారావు, టెంక మధు, టి.ఈశ్వరరావు, శంకర్, అధికారులు, ప్రజాప్రతినిథులు ప్రత్యేక పూజలు చేశారు.



# మిస్సింగ్ కేసుల దర్యాప్తులో పురోగతి సాధించాలి

**-ఎస్పీ మహేశ్వర రెడ్డి**



శ్రీకాకుళం, మార్చి 07. అపరిష్కృతంగా ఉన్న అదృశ్య (మిస్సింగ్) కేసులపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తులో పురోగతి సాధించాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నుంచి జూమ్ కాన్ఫరెన్స్ (వర్చువల్) ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న డిఎస్పీ, సీఐ, ఎస్సై లతో మిస్సింగ్,రోడ్డు ప్రమాదాల కేసులు దర్యాప్తు, విచారణ, హిట్ అండ్ రన్ కేసుల దర్యాప్తు ప్రస్తుత స్థితి, కేసులో సాదించిని పురోగతి తదితర అంశాలపై ఆయన అదనపు అదనపు ఎస్పి కెవి రమణతో కలసి సమీక్షించారు. ఈ క్రమంలో ముందుగా పెండింగ్ మిస్సింగ్ కేసుల వివరాలను స్టేషను వారీగా ఆరా తీసి కేసుల దర్యాప్తులో సాధించిన పురోగతి,చేపట్టిన చర్యల పై ఆరా తీశారు.దర్యాప్తు పూర్తి అయ్యాన ప్రతి కేసు వివరాలను సీసీటిఎన్ఎస్ పోర్టల్ నందు అప్లోడ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తప్పిపోయిన వ్యక్తులను గుర్తించేందుకు అన్నీ విధాల పూర్తి స్తాయి ప్రయత్నం చేయాలన్నారు. ఫిర్యాదులో పేర్కొన్న వ్యక్తులు ఇటీవల సాంకేతిక పరిజ్ఞానం, వ్యక్తిగత వివరాలు పరిశీలించి ఎక్కడున్నారనే విషయాన్ని గుర్తించి ఆ చోటుకు పోలీసు బృందాలు పంపించి కేసులను చేధించాలని సూచించారు. సాంకేతిక ఆధారాల ద్వారా కూడా వ్యక్తులు సమాచారం తెలుసుకొని కేసులు పరిష్కరించాలన్నారు. తప్పిపోయిన బాలికలు,మహిళ, పురుషులు మిస్సింగ్ కేసులను ప్రాధాన్యత ఇస్తూ అన్ని కోణాలలో దర్యాప్తు చేసి సదురు కేసులను వీలైనంత మేరకు ఛేదించి తల్లిదండ్రులకు బాధిత మహిళలను అప్పగించాలని జిల్లా ఎస్పీ సూచించారు. పెండింగ్ లో ఉన్న రోడ్డు ప్రమాదాల కేసులను వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు.హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు నష్టపరిహారాన్ని త్వరితగతిన అందేలా పోలీసు సైడ్ నుంచి చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులు వారి వారి పోలీసు స్టేషను, కార్యాలయాలు నుంచి పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామికి జన నీరాజనం

**-ఆకట్టుకున్న స్వామివారి తిరువీధి**



**సోంపేట, మార్చి 7(వార్త):** తాళ్లభద్రలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విశాఖకు చెందిన బాలత్రిపురసుందరి సేవా సదన్ వ్యవస్థాపకులు అక్కాజోష్యుల రమేశ్ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నుంచి పూజలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే వేడుకల్లో భాగంగా ఉదయం గణపతిపూజతో క్రతువు ప్రారంభమైంది. సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తుల తిరువీధి వేడుకగా సాగింది. బాణాసంచా వెలుగులు, కోలాటం, పాండురంగ భజన,వీధి నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అంగరంగ వైభవంగా సాగింది. మహిళలు కలశాలతో అనుసరించారు. మరోవైపు మధ్యాహ్నం స్వామివారి ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన



నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం వరకూ అన్నదాన ప్రక్రియ కొనసాగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువత అధికసంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం రోజంతా పూజలు కొనసాగుతాయని నిర్వాహకులు చెప్పారు. రాత్రికి హైదరాబాద్ సురభీ కళాకారులతో భక్త ప్రహ్లద నాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. చివరి రోజు విగ్రహాల ప్రతిష్ఠ కొనసాగనుంది. రాత్రికి విశాఖ బాలు రైడర్స్ తో ప్రత్యేక ఈవెంట్ ఏర్పాటు చేశారు. గ్రామస్థులు ఐకమత్యంగా ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించడం విశేషం.

# ఉద్దానంలో కార్గో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన విరమించుకోవాలి



**పలాస, మార్చి 7(వార్త):** ఉద్దాన ప్రాంతాన్ని ఉరి తీసే కార్గో ఎయిర్పోర్ట్ ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని కోరుతూ మార్చి 18, 19తేదీలలోగ్రామాలులో ప్రజా చైతన్యపాదయాత్రలు జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర .వెంకటరమణ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నేత వంకల మాధవరావు, సిపిఎం జిల్లా నాయకులు కొనారిమోహన్ రావు, సిపిఐ పలాస నియోజకవర్గం కార్యదర్శి చాపర వేణుగోపాల్ లు పిలుపునిచ్చారు పలాసలో శుక్రవారం టి.కే.ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన మే దో మదనం సమావేశం కార్గో ఎయిర్పోర్ట్ పోరాట కమిటీ అధ్యక్షులు కొమర. వాసు, అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో ప్రజల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం ప్రజలను నిరాశ్రయులు చేయడం అభివృద్ధి ఎలా అవుతుందని కేంద్ర పౌర, విమానయాన శాఖ మాత్యులు కింజరాపు. రామ్మోహన్ నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని వారి డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులను కొల్లగొట్టి కార్పొరేట్ కంపెనీలకు ధారాధత్వం చేస్తే అభివృద్ధి ఎలా అవుతుంది అని వారు ప్రశ్నించారు. కార్గో ఎయిర్పోర్టు కేవలం మూలపేట పో ర్టు సరుకులను రవాణా చేయడం కోసం మాత్రమే ఇది ఏర్పాటు చేస్తున్నారని. అందువలన మూలపేట పోర్టుకి కేటాయించిన 2279 ఎకరాల్లో కార్గో ఎయిర్పోర్ట్ కి అందులో 300 ఎకరాలు కేటాయిస్తే ఈ జిల్లాలో ఎక్కడ కూడా బలవంతపు భూసేకరణ చేయనవసరం ఉండదని వారు సూచించారు. జిల్లా అభివృద్ధి చెందాలన్నా, ప్రజల ఆదాయం పెరగాలన్న, వంశధార బ్యారేజ్ ఆధునికరణకు 1500 కోట్ల రూపాయలు కేటాయించి చివరి భూమి వరకు నీరు ఇస్తే ప్రజలకు సంవత్సరానికి 1000 కోట్లు నుండి 1500 కోట్లు ఆదాయం వస్తుందని తద్వారా ప్రజలు కొనుగోలు శక్తి పెరిగి అనేక అనుబంధ పరిశ్రమలు వస్తాయని ఉపాధి దొరుకుతుందని వారన్నారు. వంశధార బ్యారేజ్ ఆధునికరణకు సింపుల్ నుండి కేంద్రమంత్రి నిధులు ఎందుకు తేవడం లేదని వారు ప్రశ్నించారు. బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా సముద్ర తీర ప్రాంతాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టొద్దని కోరుతూ దశల వారి పోరాటాన్ని చేస్తామని వారు హెచ్చరించారు . కార్గో ఎయిర్పోర్టు కు వ్యతిరేకంగా మార్చ్18,19 తేదీలలో గ్రామాల్లో పాదయాత్రలు, సైకిల్ యాత్రలు చేయాలని సమావేశం నిర్ణయించింది. విశాల ప్రజల మద్దతుతో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యం యల్ న్యూడెమోక్రసీ నాయకులు గౌరకల బాలకృష్ణ, కార్యదర్శి జోగి అప్పారావు. పోట్టి ధర్మారావు, గుంటులోకనాథం, చిత్త గున్నయ్య , మర్ల సంతతోష్, మైలపల్లి శేఖర్, నల్ల పరుశురాం. గుంటి జోగిరాజు, జీడీ రైతు సంఘం కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, యువజన నాయకులు దున్న హరికృష్ణ, దున్న రామారావు . పొట్టి మోహనరావు, కోనేరు రమేష్ పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి



**శ్రీకాకుళం, మార్చి 7(వార్త):** జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. మార్చి 08, శనివారం ఉదయం 10గంటలకు జిల్లా మొత్తం మీద 18 బెంచీలు నిర్వహించనున్నామని దీనిని జిల్లాలో గల ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్ కేసులు జిల్లా అంతటా చేయబడునన్నారు. దీనిలో రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్, మోటార్, యాక్సిడెంట్, ఎన్ఐ యాక్ట్, మాట్రిమోనియల్, ఎక్సైజ్ కేసులు మొదలగు రాజీపడదగ్గ కేసులను ఈ జాతీయ లోక్ అదాలతో రాజీ చేసుకుని ఆపీలు లేని తీర్పుని పొందగలరని సూచనలు ఇచ్చారు.

# ఎల్లమ్మ తల్లి జాతరకు సర్వం సిద్ధం

**- లక్షలాది మంది జాతరకు వచ్చే అవకాశం?**

**- పక్క ఏర్పాటులు చేసిన ఆలయ కమిటీ**



**పలాస, మార్చి 7(వార్త):** కోర్కెలు తీర్చే కల్పవల్లిగా వాస్కెక్కిన ఎల్లమ్మ తల్లి జాతరకు సర్వము సిద్ధమయ్యేనాట్ల ఆలయ కమిటీ తెలిపింది. శనివారం జరిగే ఎల్లమ్మ తల్లి జాతరకు భక్తుల కోసం ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులు తెలిపారు. జమిందార్ల కాలము నుంచి జరుగుతున్న జాతర అందరికోసం కఠిన నిర్ణయాలుతప్పవుని ఆలయకమిటీ వెల్లడించారు. పలాస మున్సిపాలిటీ లోని స్థానిక ఎల్లమ్మవీధిలో వెలసిన ఆల యంలో శనివారం జరిగే జామి ఎల్లమ్మజాతరకు ఏర్పాట్లు పూర్త య్యాయి. ఏటా శివరాత్రి అనం తరం ఎనిమిదో తేదిన ఇక్కడ తర్లాకోట జమిం దార్లు కాలం నుంచి సంప్రదాయపద్ధతిలో జాతర నిర్వహిస్తారు. రాష్ట్రంతోని పలు ప్రాంతాలతో పాటుఒడిశా, ఛత్తీస్ఘడ్ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు యాత్రకు తరలివచ్చి ఎల్లమ్మను లక్షాధిమంది దర్శించుకుంటారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆవాహన కార్యక్ర మాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మేళతాళాలు, తప్పెటగుళ్లు, డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. అమ్మవారి జంగెడిని నిర్వాహకులు తలపై పెట్టుకొని సంప్రదాయ పద్ధతిలో తర్లాకోటలోని జమిందారి వంశస్థులు పూజలు చేసే అమ్మవారి ఆల యానికి తరలివెళ తారు. శుక్రవారం సింధూర పంట(సింధూరం తీయడం)తో అమ్మవారి జాతర ప్రారంభమవుతుంది. జమిందారి వంశస్థులు తొలి పూజ జరపడంతో పాటు అమ్మవారి ఆలయాన్ని శుద్ధి చేసే కార్యక్రమం నిర్వహించిన అనంతరం భక్తులకు ఎల్లమ్మను దర్శనం కల్పిస్తారు. అమ్మవారికి పడి(బియ్యం, వేప ఆకులు) ముడి కట్టి ఆలయ శిఖరంపై విసరడం ఆచారంగా వస్తోంది. లక్షలాది మంది భక్తులు శనివారం వేకువజాము నుంచి రాత్రి 12 గంటల వరకూ దర్శనం చేయడానికి ఏర్పాట్లు చేశారు. తర్లాకోట జమిందారుల నుంచి కొల్లకోట వంశీయులు ఆలయ అర్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. పోలీసులు ముందుస్తూ జాగ్రత్తలు చేపట్టారు. మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు అలాగే కమీషనర్ ఎన్ రామారావు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు చేశామని ఆలయ కమిటీ అధ్యక్షులు మన్మధుడు తో పాటు ఇతర కమిటీ సభ్యులు గత రెండు రోజులు గా అన్ని ఏర్పాట్లు చేసారు. ఇక్కడ కు వచ్చి వ్యాపారం చేసే వరికి తగిన ఏర్పాట్లు చేసారు. జాతరకు పెద్ద ఎత్తున భక్తులు సందర్భంగా భారీగా ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని కాశీబుగ్గ డిఎస్పి ఎం వెంకట అప్పారావు తెలిపారు.

**ట్రాఫిక్ ఆంక్షలు**

ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవ సందర్భంగా ఒక్క రోజు (ఉదయం 6 గంటల నుండి రాత్రి 2 గంటల వరకు) పట్టణములో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగు తాయని డిఎస్పి ఎం వెంకట అప్పారావు తెలిపారు. మూడు రోడ్డు జంక్షన్ నుండి పలాస వైపునకు ఎటువంటి పెద్ద వాహనములు, చిన్న వాహనములు అనుమతించబడవని ప్రకటనలో తెలియజేశారు. పలాస వైపు నుండి కాశీబుగ్గ వైపు వచ్చే వాహనములు కోసంగిపురం లేదా బెండి గెట్ వైపు నుండి రావాలిని అన్నారు. జాతరకు వచ్చే వారు పలాస జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో గాని, రైల్వే గ్రౌండ్ లో గాని వాహనములు పార్క్ చేసుకోవాలిని, ఈ ఆంక్షలు సమయములో ఆటో వారు సహకరించి జాతరకు వచ్చే భక్తులను మూడు రోడ్డు వద్ద గానీ, పలాస జూని యర్ కాలేజీ వద్ద గానీ దించి వేసి సహకరించగలరుని కోరారు. ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా ప్రజలంతా సహకరించాలని కోరారు.

# ప్రాణాలొదిలేస్తాం.. ఎయిర్‌పోర్టుకు సహకరించం



**మందస, మార్చి 7(వార్త):** మందస మండలం రాంపురం పంచాయతీ బిడిమి గ్రామంలో ఎయిర్ పోర్ట్ భూబాధిత రైతులు దున్న హరికృష్ణ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఎయిర్ పోర్ట్ భూబాధిత రైతులు తరుపున హరికృష్ణ మాట్లాడుతూ ఇటీవల కొందరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సహకరిస్తామని పత్రికలలో మాట్లాడిన వారి మాటల్ని భూ బాధితులమైన మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గత నాలుగు నెలలు నుంచి కంటికి నిద్ర లేకుండా, కడుపుకి అన్నం లేకుండా ఎయిర్ పోర్ట్ నిర్మాణం వద్దని ఎయిర్ పోర్ట్ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు కొమర వాసు ఆధ్వర్యంలో ప్రతీ గ్రామానికి తిరిగి బాధిత రైతులంతా ఏకమై పోరాటం చేస్తుంటే మీ కళ్ళు నెత్తికి ఎక్కాయా అని ప్రశ్నిస్తున్నామన్నారు. అభివృద్ధి పేరిట పచ్చని కొబ్బరి, జీడి, పనస, మునగ పంట పొలాల్లో ఎయిర్ పోర్ట్ నిర్మించి ఎవరికి లబ్ధి చేకూర్చాలనుకుంటున్నారన్నారని ప్రశ్నించారు. స్థానికంగా ఉన్న మా స్థిరాస్తి భూములు కోల్పోతాయని మేము భయాందోళనలో ఉంటే మా తరుపున సెంటు భూమి లేని వారు, ఉద్దానం ప్రాంతానికి సంబంధం లేని వారు మా పోరాటానికి మద్దతు తెలుపుతుంటే.. వాళ్లే ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అడ్డుపడుతున్నారని వాళ్ళని హేళనం చెయ్యడం సరి కాదన్నారు. నాటి నుంచి నేటి వరకు సామాజిక బాధ్యత కలిగిన ఉద్యమకారులు లేకపోయి ఉంటే ఈపాటికి ఉద్దానం ప్రాంతాన్ని ఎప్పుడో కార్పొరేట్ పెద్దలకు అప్పనంగా అప్పజెప్పేవారని గుర్తు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే శిరీష కూడా పలు సందర్భంలో రైతులు అనుమతి లేనిదే సెంటు భూమి కూడా తీసికోబోమని చెప్పినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రాణాలు పోయినా సరే ఎయిర్ పోర్ట్ కు సెంటు భూమి కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. 1394 ఎకరాల్లోని భూ బాధిత రైతుల్లో ఎంతమంది స్వచ్ఛందముగా ముందుకు వచ్చి, అభివృద్ధి కోసం భూమిలు ఇస్తారో.. మన ఉద్దానం ప్రజలు ముందు పూర్తి వివరాలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బాధిత రైతులు జుత్తు గణపతి, జుత్తు చంద్రమ్మ, జానకమ్మ, గున్నయ్య, ధర్మారావు, అప్పారావు, ఉపేంద్ర, జుత్తు మోహిని, వల్లమ్మ, మెట్టూరు పురుషోత్తం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద కుటుంబాలను గుర్తించండి

**-కమిషనర్ రామారావు**



**పలాస, మార్చి 7(వార్త):** ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన పి 4 (పీపుల్, పబ్లిక్, ప్రైవేట్,పార్టనర్షిప్) సర్వే తక్షణమే పూర్తి చేయాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ పరిపాలక సంఘంలో గల అన్ని సచివాలయంల లోని కార్యదర్శులుతో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను గుర్తించ వలసిందిగా తెలియజేశారు. సేకరించిన డేటా ఆధారంగా ఇంటి అవసరాలకు అనుగుణంగా ప్రైవేట్ రంగంతో కలిసి ప్రత్యేక ప్రాజెక్టులు అమలు చేయబడతాయిని తెలిపారు. ప్రభుత్వము వారు సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించేందుకు గాను ఖచ్చితమైన వివరములు అందించడమే ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు. ఈ శిక్షణ తరగతులలో కావున కార్యదర్శులు అందరూ ఈ సర్వేను సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన నిరుపేదలను సక్రమంగా గుర్తించవలసిందిగా తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కమాస్టర్ ట్రైనీస్ గాలి ముకుందరావు, అట్టాడ అప్పన్న, పురపాలక సంఘంలో గల 16 సచివాలయంలలో గల అందరు కార్యదర్శులు పాల్గొన్నారు.



## హెూంగార్డు కుటుంబానికి చేయూత

**శ్రీకాకుళం, మార్చి 7(వార్త):** ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు బుక్కా నాగరాజు కుటుంబానికి ఆర్థిక చేయూతగా నగదు చెక్కును జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. శ్రీకాకుళం జిల్లా హెూంగార్డు విభాగము చెంది, జిల్లా పోలీసు కార్యాలయంలో హెూంగార్డుగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన హెూంగార్డు నాగరాజు సతీమణి పద్మాజా నకు సహచర హెూంగార్డు ఉద్యోగులు అందరు కలిసి ఆర్థిక సహాయంగా స్వతహాగా ఇచ్చిన సుమారు 4.10 లక్షల నగదు చెక్కును శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. నాగరాజు అకాల మరణం బాధాకరమని,కుటుంబ సభ్యులకు ఏటువంటి సమస్య, అవసరం ఉన్న యెడల పోలీసు శాఖ అండగా,ఎల్లవేళలా తోడుగా ఉంటుందన్నారు. సమస్యలు ఉన్న నేరుగా నన్ను సంప్రదించవచ్చనని ఎస్పీ భరోసా కల్పించారు. విధులు నిర్వర్తిస్తూ మరణించిన లేదా రిటైర్మెంట్ పొందిన హెూంగార్డుల కుటుంబ సభ్యులకు జిల్లాలో పనిచేస్తున్న తోటి హెూం గార్డులు అందరు కలిసి ఇటువంటి సమయంలో ఆర్థిక చేయుతగా అండగా ఉండటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏ.ఓ. సి.హెచ్. గోపినాథ్,రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి.రమణ కుటుంబ సభ్యులు ఉన్నారు.

## శానాపతి కిషోర్‌కు అరుదైన అవకాశం

**-మాజీ సీఎం జగన్ తో ఫ్లైట్ లో కలయిక**



**మందస, మార్చి 7(వార్త):** అదృష్టం ఎలా వస్తుందో ఎవరూ చెప్పలేం.. అరుదైన అవకాశాలు శాశ్వత గుర్తులుగా మిగులుతాయి. ఒక్కోసారి కావాలని కోరుకున్నది దొరకకపోయినా.. అదృష్టవశాత్తూ తీపి జ్ఞాపకాలను జీవితంలో గుర్తుంచుకోవడానికి అవకాశాలు దొరుకుతుంటాయి. సరిగ్గా శానాపతి కిషోర్ కుమార్ కు ఇదే జరిగింది. మందస పట్టణానికి చెందిన శానాపతి కిషోర్ కుమార్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా ఉంటారు. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వద్ద కిషోర్ కు ప్రత్యేక స్థానం ఉంది. కిషోర్ కుమార్ విజయవాడ నుంచి హైదరాబాదు వరకు విమానంలో బయలు దేరారు. డైరక్ట్ గా వెళ్లాల్సిన విమానం బెంగుళూరు మీదుగా వెళ్లాల్సి రావడంతో సరిగ్గా అదే ఫ్లైట్ లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, భారతి దంపతులు ఉన్నారు. జగన్ ను చూసిన కిషోర్ అవాక్కయ్యారు. జగన్ వద్దకు వెళ్లి, తాను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడనని, మాజీ మంత్రి అప్పలరాజుతో ఉన్న అనుబంధం చెప్పారు. దీంతో జగన్మోహన్ రెడ్డి ఓ ఐదు నిముషాల పాటు కిషోర్ కుమార్ తో మాట్లాడడానికి, సెల్ఫీకి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ 'వార్త'తో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో ఆకస్మాత్తుగా కలవడం ఎంతో ఆనందం ఇచ్చిందన్నారు. విమానంలో కూడా మాట్లాడడానికి అవకాశం కల్పించిన ఆయన పార్టీ కేడరు కు ఎంతో విలువ ఇస్తున్నారన్నారు. తన జీవితంలో ప్రత్యేకంగా ఆయనతో కలిసిన అనుభూతి మరవలేదనిదన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

**పలాస, మార్చి 7(వార్త):** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలో శ్రీ విద్యా వాహిని డిగ్రీ కళాశాలలో శుక్రవారం దివిస్ లేబరేటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. హాజరైన వారిలో సుమారుగా 50 మందిని గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ గా నిరుద్యోగ యువతకు ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశామని హెచ్ఆర్ పూర్ణ చందన రావు, ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ విద్యా వాహిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆయుధం గిరిబాబు, కరస్పాండెంట్ పైల తిరుమలరావు, ఏవో పేరాడ సంధ్యారాణి అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546